రాగం :

తాళం :

రచన : సత్యవాడ సోదరీమణులు

సంగీతం :

గానం :

# 119. అరుదెంచె సంక్రాంతి

ప॥ అరుదెంచె సంక్రాంతి విరబూసె చామంతి

పరిమళం వెదజల్లి పలుకరించెను బంతి ॥అరుదెంచె॥

చ॥1 ముంగిళ్ళ ముత్యాల రంగవల్లులు తీర్చి

అంగనలు సొగసుగా గొబ్బిపూజలు సేయ

పొంగారు భక్తితో రంగరంగాయనుచు

భక్తవరులేకమై భజన కీర్తనపాడ ॥అరుదెంచె॥

చ॥2 వన్నెచిన్నెల బొమ్మలెన్నో కొలువుగా తీర్చి

సంక్రాంతి లక్ష్మికి స్వాగతం పలికి

కన్నెలందరు నేడు వ్రతినబూనిరి చూడు

వరకట్నమును కోరు వరుని చేరబోరు ॥అరుదెంచె॥